క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గాండ్లపెంట: గాండ్లపెంట సచివాలయం పరిధిలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని కాలనీలో మంగళవారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ పోరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు.

పీహెచ్‌సీ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సెల్వియా సొలోమన్

ముదిగుబ్బ: మండల పరిధిలోని మలకవేమల పీహెచ్‌సీని సోమవారం డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సెల్వియా సొలోమన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. 2022-23 సంవత్సరంలో అన్ని ప్రోగ్రాంలలో సాధించిన ప్రోగ్రెస్‌పై ఆరా తీశారు. కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్ర నాయక్, పీహెచ్ఎస్ లక్ష్మీనరసమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి వేణుగోపాల్ రెడ్డి, స్టాఫ్ నర్సులు, సీహెచ్‌ఓలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలి



విద్యార్థులతో పుస్తక పఠనం చేయిస్తున్న గ్రంథాలయాధికారి, ఉపాధ్యాయులు

కనగానపల్లి: విద్యార్థులు బాల్య దశ నుంచే పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలని గ్రంథాలయాధికారి గోవిందు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం, నీతి కథలు చదవటంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగముని, రామాంజనేయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తన కాయలు సరఫరా చేయాలి



విత్తన వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న ఎంపీపీ ఎంపీపీ రఫీనాయక్

తలుపుల: మండలంలోని వేపమానిపేట రైతు భరోసా కేంద్రానికి సరఫరా అయిన విత్తన వేరుశనగ కాయలను సోమవారం ఎంపీపీ రఫీనాయక్, మండల అగ్రి బోర్డు చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, ఎంపీడీఓ రామానాయక్, ఏఓ షాదాబ్ పరిశీలించారు. విత్తన నాణ్యతను పరిశీలించారు. నాణ్యమైన విత్తన కాయలను రైతులకు అందించాలన్నారు. నాణ్యత లేని కాయలను వెనక్కి పంపాలని ఏఓకు సూచించారు. విత్తన వేరుశనగ కోసం రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. బస్తా ధర రూ.1,674 చొప్పున 3 బస్తాలు తీసుకోవచ్చని ఏఓ తెలిపారు.

అక్కదేవతల ఆలయానికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్

తనకల్లు: మండల పరిధిలోని మంగదిన్నెపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న అక్కదేవతల ఆలయానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ సోమవారం రూ.25 వేల విరాళాన్ని ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కదిరి పట్టణాధ్యక్షుడు బాహుద్దీన్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ, గంగప్ప నాయకుడు, చంద్రశేఖర్ నాయుడు, చంద్ర పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం నూతన కమిటీ ఎన్నిక

తనకల్లు: మండల వాల్మీకి, బోయ సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎన్.రామాంజినేయులు, కన్వీనర్‌గా ఎస్ శ్రీనివాసులును ఎన్నుకున్నారు. మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. అలాగే కదిరి నియోజకవర్గ ప్రెసిడెంటుగా జయచంద్ర, ఉపాధ్యక్షుడిగా టీ.రమణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మల్లికార్జునను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడు బూదిలి ధనుంజయ పాల్గొన్నారు.

సంక్షేమాన్ని వివరిస్తూ.. ముందుకెళ్తూ

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



17వ వార్డులో పథకాల లబ్ధిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ఏం అవ్వా ప్రతి నెలా పింఛన్ వస్తోందా? అన్నా నేతన్న నేస్తం పథకానికి దరఖాస్తు ఇచ్చావా? అక్కా ఇంటి పట్టా మంజూరైందా అంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు పరిష్కరించారు. సోమవారం పట్టణంలోని 17వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి.. వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరించారు. అంతేకాక సాంకేతిక తప్పిదాల వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని పలువురు లబ్ధిదారులు సమస్యలను విన్నవించారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే కేతిరెడ్డి.. వెంటనే సమస్యలను పరిష్కరించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. అత్యధిక సంఖ్యలో చేనేతలు నివసించే ధర్మవరం పట్టణంలో నేతన్న నేస్తం పథకం ద్వారా ప్రతి యేడాది రూ.24 వేల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరుగుతోందన్నారు. ఇళ్లు లేని చేనేత కార్మికులు, పేదలకు 1.50 సెంట్ల స్థలంలో ఇంటి నిర్మాణం, మగ్గంషెడ్‌కు ప్రభుత్వం చేయూతనందిస్తోందన్నారు. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు సంక్షేమం వివరించడంతో పాటు సమస్యలను పరిష్కరించడం తొలి ప్రాధాన్యతగా తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్లు ఎర్రగుంట భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, డీఈ వన్నూర్‌స్వామి, వార్డు కౌన్సిలర్ నీలూరి వెంకటరాముడు, పలువురు కౌన్సిలర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కొత్తచెరువు: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఏ ఇబ్బందుల్లో ఉన్నా అండగా ఉంటామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన డీలర్ వడ్డే శీన, గిరిని సోమవారం పరామర్శించారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడద్దని, అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం వారికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అగ్రిబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డెప్పరెడ్డి, మటన్ శంకర్, నాగరాజు, ఉపాధ్యక్షురాలు వడ్డే సరళ, వాల్మీకి శంకర్, టౌన్ కన్వీనర్ వడ్డె భాస్కర్, ఎంపీటీసీ రఫీ, శాంషేర్, జాకీర్, ఆవుల అశోక్, మారుతి, శివ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలో 17 వార్డు బీడుపల్లిలో సోమవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పర్యటించారు. మృతుల కుటుంబాలు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. వివాహం చేసుకున్న రేషన్ షాప్ డీలర్ మరళీకృష్ణారెడ్డి, హరితను ఆశీర్వదించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు చెన్నప్ప భార్య నారాయణమ్మ, రాఘవేంద్ర కుమారుడు హర్షవర్ధన్‌ను పరామర్శించారు. ఇటీవల కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న శ్రీనాథ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, మెప్మా అధ్యక్షురాలు సాయిలీల, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు రుషీకేశవరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, నారాయణరెడ్డి, లోకనాథరెడ్డి, ఈశ్వరప్ప, నాయకులు చింతా శ్రీధర్‌రెడ్డి, దాసిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, నారాయణరెడ్డి, ఓబుళరెడ్డి, చెన్నకృష్ణ, రామచంద్రారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇటీవల వివాహం చేసుకున్న డీలర్ మనోహర్‌రెడ్డి కుమార్తె నీలిమరెడ్డి, అశోక్‌కుమార్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ట్రాన్స్‌కో ఉద్యోగి చాంద్‌బాషాను పరామర్శించారు. సోముశేఖర్‌రెడ్డి భార్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఓదార్చారు.

నాలుగు రోజులుగా మృత్యువాత పడుతున్న గొర్రెలు



గొర్రెలకు మందులు వేస్తున్న వైద్య సిబ్బంది

తాడిమర్రి: మండలంలోని చిల్లవారిపల్లి గ్రామంలో కేతిరెడ్డి ఓంశేఖర్ రెడ్డి అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలు గత నాలుగు రోజులుగా మృత్యువాత పడుతున్నాయి. వివరాలు.. కేతిరెడ్డి ఓంశేఖర్ రెడ్డి గత 20 ఏళ్లుగా గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో 100 గొర్రెల్లో శనివారం 12 గొర్రెలు, ఆదివారం 12 గొర్రెలు ఉన్న ఫలంగా మూర్ఛవ్యాధి సోకినట్లు కృంగిపోయి మృతి చెందాయి. సమాచారం అందుకున్న సర్పంచ్ పిట్టు పెద్దిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్టు పరమేశ్వర్‌రెడ్డి తదితరులు ఈ విషయాన్ని పశు వైద్యాధికారి స్వర్ణ దృష్టికి తీసుకెళ్లారు. వెటర్నరీ అసిస్టెంట్ రామాంజినేయులు, గోపాలమిత్ర బాషా తదితరులు సోమవారం గ్రామానికి వెళ్లి గొర్రెలకు మందులు వేశారు. అయితే సోమవారం కూడా నాలుగు గొర్రెలు మృతి చెందగా మరో ఐదు గొర్రెల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. వరుసగా గొర్రెలు మృతి చెందుతుండటంతో గొర్రెల కాపరి కుటుంబం ఆందోళన చెందుతోంది. అధికారులు స్పందించి ఉన్న గొర్రెలనైనా కాపాడాలని కోరుతున్నారు.

11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి లారీ టైర్లు దగ్ధం



మంటల్లో పూర్తిగా కాలిపోయిన లారీ, అజాక్స్ టైర్లు

ఎన్పీకుంట: మండల పరిధిలోని గోపాలపురం సమీపంలో 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి లారీ టైర్లు దగ్ధమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. విద్యుత్ శాఖ ఏఈ తెలిపిన వివరాలు.. కదిరి నుంచి పడమరనడింపల్లి గ్రామానికి కాంక్రీట్ కలిపే అజాక్స్ మిషన్‌ను లారీలో తీసుకెళ్తున్నారు. గాండ్లపెంట మండలం పాయకట్టు గ్రామం దాటిన తరువాత ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో అజాక్స్ మిషన్‌కి 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలాయి. దీంతో మంటలు చెలరేగి లారీ వెనుక భాగంగలోని టైర్లు, అజాక్స్ టైర్లు పూర్తీగా దగ్ధమయ్యాయి. అయితే ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, మూడు విద్యుత్ స్థంభాలు విరిగినట్లు ఏఈ తెలిపారు. ఈ ఫీడర్ గాజులవారిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు.

ఆయిల్ దుకాణంలో నగదు చోరీ

కదిరి టౌన్: పట్టణంలోని కోనేరు సమీపంలో ఉన్న ఎస్ఎస్‌జే ఆయిల్ దుకాణంలో రూ.20 వేలు చోరీకి గురైనట్లు నిర్వాహకుడు శ్రీనివాసులు సోమవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనివాసులు ఆదివారం రాత్రి దుకాణం బంద్ చేసుకుని ఇంటికి వెళ్లాడు. గుర్తు తెలియని దుండగలు దుకాణం తాళం పగలగొట్టి రూ.20 వేలు ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం దుకాణానికి వెళ్లడంతో తాళం పగలగొట్టి ఉండటం గమనించిన నిర్వాహకుడు దుకాణంలోకి వెళ్లి చూశాడు. రూ.20 వేలు చోరీకి గురైనట్లు తెలిపారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓబుళేశ్వర స్వామి భూముల వేలం

తలుపుల: గంజివారిపల్లి గ్రామంలోని మండల పరిషత్ హైస్కూల్‌లో సోమవారం ఓబుళేశ్వర స్వామి భూములను కౌలుకు ఇచ్చేందుకు వేలం పాట నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ రాణాప్రతాప్, ఏసీ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఈఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో 15 మంది డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. పాపులమ్మ రూ.3.5 లక్షలకు భూములను దక్కించుకున్నారు. ఈ వేలం పాట మొత్తం ఏడాదికి మాత్రమే, అయితే ఇదే విధంగా పై మొత్తాన్ని మూడేళ్ల పాటు చెల్లించి కొనసాగించుకోవచ్చు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐలు మధు, శివశంకర్ నాయక్, భజరంగ రాముడు, ఎస్ఐలు ముగ్బుల్‌బాషా, మల్లికారున్న రెడ్డి, శరత్‌చంద్ర బందోబస్తు చేపట్టారు.

జోరుగా ఇళ్ల నిర్మాణాలు

కనగానపల్లి: మండలంలోని పలు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన హౌసింగ్ అధికారులతో కలిసి కనగానపల్లిలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇళ్లను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహకారంతో నిర్మాణాలు చేస్తున్నామన్నారు. మండలంలోని కనగానపల్లి, వేపకుంట, తూంచర్ల, బద్దలాపురం గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సామగ్రితో పాటు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయిస్తున్నామన్నారు. ఇందుకు హౌసింగ్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు తమవంతు సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ అంకె అశోక్, బీసీ ముత్యాలు, రవి, గోపాల్, ఓబిలేసు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు



కలెక్టర్ అరుణ్‌బాబును సత్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి

పుట్టపర్తి అర్బన్: జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సమాచారాన్ని కలెక్టర్ వివరించారు. అనంతరం ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బి.వెంకటేశ్వర్లు కలిసి పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో పలువులు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

నల్లచెరువు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శకుంతల ఆధ్వర్యంలో సోమవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి పనులు చేసే కూలీల సంఖ్య పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. హార్టికల్చర్ కింద రైతుల పొలాల్లో మొక్కలు నాటడానికి వెంటనే గుంతలు తీసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏపీఓ మంజుల, ఈసీ బాలు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న యశోద కాన్సెప్ట్ పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్

ధర్మవరం: బాస్కెట్‌బాల్ పోటీల్లో యశోద పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్ తెలిపారు. సోమవారం స్థానిక యశోద కాన్సెప్ట్ పాఠశాలలో క్రీడాకారులను అభినందించారు. ఈనెల 14న అనంతపురంలోని అశోక్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ అండర్-16 విభాగం జూనియర్ విభాగంలో మాధవసాయి, నిత్యశ్రీలు ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగే బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

కదిరి అర్బన్: నిబంధలకు విరుద్ధంగా అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న పట్టణంలోని చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, ఆర్ఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. చైతన్య స్కూల్ యాజమాన్యం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంచుతూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఆరోపించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

ధర్మవరం అర్బన్: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపికైనట్లు ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో సోమవారం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగే ఆరవ యూత్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టులో ధర్మవరం పట్టణానికి చెందిన బాలికలు కిరణ్మయి, సల్మా, నీఖ్య, బాలుర విభాగంలో విజయ్ తరుణ్, మాధవ్ చోటుదక్కించుకున్నట్లు పేర్కొన్నారు. ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 10వ తేదీన అనంతపురం జిల్లాలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించి ధర్మవరానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి హిదయ్‌తుల్లా, కోచ్ సంజయ్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల మంజూరు



ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తలుపుల: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా సంకల్పిస్తే.. ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలువ నీడలేని నిరుపేదలు ఉండకూడదనే లక్ష్యంతో ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి సమీపంలోని గంజివారిపల్లి రోడ్డులో ఉన్న జగనన్న కాలనీ 220 ప్లాట్‌ల లే అవుట్‌లో ఎంపీపీ రఫీనాయక్, ఎంపీడీఓ రామానాయక్ ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాలకు భూమిపూ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈనెలాఖరు లోపు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. పునాది పూర్తికాగానే రూ.70 వేలు బిల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా చేయడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల వారికి ఆర్థికంగా రూ.2 లక్షల కోట్లు డీబీటీ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పురుషోత్తం రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, కుర్లిశివారెడ్డి, సేవాదళ్ ఇన్‌చార్జి డికె బాబు (కృష్ణారెడ్డి), అగ్రి బోర్డు చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, సర్పంచులు శ్రీరామ్‌రెడ్డి, టోపీ రమణ, షేక్షావలి, సుదర్శన్ రెడ్డి, వెంకటనారాయణ, దివాన్ వలి, రాజగోపాల్ రెడ్డి, హౌసింగ్ ఏఈ బార్గవి, మౌలా పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ వైవీ కౌసల్య

తనకల్లు: అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని మండలాన్ని అభివృద్ధి చేస్తామని ఎంపీపీ వైవీ కౌసల్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పూల నరసింహులు ఆధ్వర్యంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యల వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఈఓ లలితమ్మ మాట్లాడుతూ.. రెండో విడత నాడు-నేడు పథకంలో భాగంగా 25 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. స్థానిక 30 పడకల ఆసుపత్రిలో వైద్యులు కాన్పులను చేయడం లేదని వైస్ ఎంపీపీ నాగలక్ష్మమ్మ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించేలా చూడాలని కోరారు. మండలానికి ప్రభుత్వం 238 పక్కా గృహాలను మంజూరు చేసినట్లు హౌసింగ్ ఏఈ కిషోర్ తెలిపారు. లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సానే రమణమ్మ, ఏఓ శ్రీహరినాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మౌలాబి, రామలక్ష్మమ్మ, సర్పంచులు సురేష్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, నాగేంద్ర, రామచంద్రారెడ్డి, మునేనాయక్, ఎంపీటీసీలు ఆదినారాయణ, శ్రీనివాసులు, జయప్రద పాల్గొన్నారు.

చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలి



నూతన అధ్యక్షుడు రామాంజినప్పను సన్మానిస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

పుట్టపర్తి టౌన్: అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు చట్టసభల్లో సముచితమైన స్థానం కల్పించాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సాయి ఆరామంలో ఎమ్మార్పీస్ జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ సమాజంలో మాదిగలపై వివక్ష కొనసాగుతుందన్నారు. 29 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నా ఇప్పటికీ నెరవేరలేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రం వాడుకొంటున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలన్నారు. అనంతరం సత్యసాయి జిల్లా నూతన అధ్యక్షుడిగా రామాంజినప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగల చైతన్యం కోసం శింగనమల నియోజకవర్గం నుంచి చైతన్య యాత్ర చేపడతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆసాది గంగిశెట్టి, రాష్ట్ర కారదర్శి శేఖర్, నాయకులు కుళ్లాయప్పా, వెంకటేష్, తిమ్మన్న, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో తాము సంక్షేమ పథకాలను అందుకుంటూ సంతోషంగా ఉన్నామని ప్రజలు తెలిపారు. అనంతరం గ్రామంలో సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి, నాయకులు వెంగల్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, కిరణ్‌మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మునిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ధర్మవరం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో పది, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక పురస్కారాలు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి, కొత్తకోట భాస్కర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు 500 మార్కులు, ప్రైవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు పురస్కారాలకు అర్హులన్నారు. ఇంటర్‌లో 950 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ మార్కులు జాబితా, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలను 9966008671 నంబర్‌కు వాట్సాప్‌లో పంపాలని కోరారు.